నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 2 జనవరి 2024
TUESDAY, JANUARY 2, 2024
SIDDIPET
పేజీలు : 8
PAGES



కొలువుదీరిన కొమురవెల్లి మల్లికార్జునస్వామి

## 7న మల్లన్న కల్యాణం

- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- రెండు రోజులపాటు పెండ్లి వేడుకలు
- భారీగా తరలిరానున్న భక్తులు



సిద్దిపేట జిల్లాకేంద్రంలోని కోటిలింగాల ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

## న్యూ ఇయర్ జోష్

- పెద్ద ఎత్తున కేక్ కటింగ్‌లు
- హోరెత్తిన శుభాకాంక్షలు
- వేడుకల్లో పాల్గొన్న యువతీయువకులు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శుభాకాంక్షలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు సోమవారం అంబరాన్నంటాయి. 2024కు చిన్నా పెద్ద అట్టహాసంగా స్వాగతం పలికారు. కేక్‌లు కట్‌చేసి నోరు తీపి చేసుకున్నారు. అలయ్ బలయ్‌తో శుభాకాంక్షలు చెప్పకొన్నారు. డిసెంబర్ 31 రాత్రి హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, బార్లు కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి 12 దాటగానే యువత బైక్‌లతో రోడ్లపైకి వచ్చి న్యూ ఇయర్ విషెస్‌తో హోరెత్తించింది. ఆలయాలకు భక్తులు పోటెత్తారు. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలు తీసుకోబోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆక్షాంక్షించారు.

- సిద్దిపేట, జనవరి 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

-లోపలి పేజీల్లో..

## నడక కష్టాలకు చెక్



సిద్దిపేట రూరల్ మండలం బచ్చాయిపల్లి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఫైల్)

- 15 మంది రైతు కుటుంబాల పిల్లలకు ఉచితంగా సైకిళ్లు అందజేత
- ఒక్కో సైకిల్ ధర రూ.6 వేలు
- బచ్చాయపల్లి టు లక్ష్మీదేవిపల్లి ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు
- మనసున్న మా రాజు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

6

**ఆ విద్యార్థులంతా** రైతు, రైతు కూలీల కుటుంబాల పిల్లలు. సిద్దిపేట రూరల్ మండలంలోని బచ్చాయపల్లిలో ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేసుకున్న వారంతా సమీపంలోని లక్ష్మీదేవిపల్లి ఉన్నత పాఠశాలకు కాలినడక రోజూ వెళ్లి చదువుకుంటున్నారు. తల్లిదండ్రులు ఉదయమే వ్యవసాయం, వ్యవసాయ పనులకు వెళ్తుండడం.. విద్యార్థులు సమయానికి పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల సమస్యను స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను విన్న హరీశ్‌రావు రెండు నెలల క్రితం స్వయంగా సైకిళ్లు కొనుగోలు చేసి ఉచితంగా 15 మంది విద్యార్థులకు అందజేసి మనసున్న మా రాజు అనిపించుకున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

- సిద్దిపేటరూరల్, జనవరి 1

మధ్యపేజీల్లో..

## ఫుల్ కిక్

- రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు
- డిసెంబర్‌లో రూ.376 కోట్ల వ్యాపారం
- గతేడాది కంటే అధికంగా రూ.9.5 కోట్లు పెరిగిన మద్యం విక్రయాలు
- కిక్కిరిసిన వైన్స్‌లు, బార్లు

ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరుగా మద్యం అమ్మకాలు

30, 31 తేదీల్లో రూ.37.27 కోట్ల మద్యం విక్రయాలు



**ఉమ్మడి మెదక్ జిల్లాలో మద్యం ఏరులైపారింది.** మద్యం దుకాణాలు, బార్లు కిక్కిరిసిపోయాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో రూ.37.27కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సోమవారం అర్ధరాత్రి వరకు మద్యం అమ్మేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు కొనసాగాయి. 2022 డిసెంబర్ 30, 31లో రూ.28 కోట్ల విలువ చేసే మద్యం అమ్మగా, 2023 డిసెంబర్ 30, 31లో రూ.37.27 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడంతో ఎక్సైజ్‌శాఖకు పెద్దమొత్తంలో ఆదాయం సమకూరింది. గతేడాది కంటే అధికంగా 9.5 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి.

- సంగారెడ్డి/ మెదక్, (నమస్తే తెలంగాణ), జనవరి 1